ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Gram: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Regd. H. 309
ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

కొత్తగా వచ్చాయి!
ట్రౌజర్లు
మరియు
జాకెట్లు
Double Barrels
Kay Bonds
వివరములకు:
దయాల్
తింక్‌రోడ్, అబిడ్స్‌బార్నర్, హైదరాబాద్ ఫోన్: 45975
(Khan & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

సుగుణ మోటార్సు అండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్. 74808
SUGUNA
నకిలీలనుచూసి మోసపోకండి
ది సన్ యింజనీరింగు కంపెనీ
158. రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాదు-3

సంపుటి: 13 సంచిక 108 • సికిందరాబాద్ 8—2—1973 గురువారం • 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

చర్చలద్వారా సమస్యపరిష్కారానికి ప్రత్యేకరాష్ట్రవాదులకు ప్రధాని అభ్యర్థన

హింసాయుత చర్యలను రాజకీయ పక్షాలు ఖండించనందుకు విమర్శ

ఆంధ్రతెలంగాణా ప్రత్యేక రాష్ట్రవాదుల సదస్సు

హైదరాబాద్ ఫిబ్రవరి 7 (యు. ఎన్. ఐ)
రాష్ట్ర విభజనను కోరే ఆంధ్ర తెలంగాణా కాంగ్రెస్ నాయకుల సంయుక్త సమావేశాన్ని ఈ నెల 17 న బడులు 15 వ తేదీన ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్టు తెలంగాణా కాంగ్రెస్‌ఫోరం అధ్యక్షుడు శ్రీ ఎం. చెన్నారెడ్డి నేడిక్కడ పత్రికావారితో చెప్పారు.

ప్రత్యేక వాదులైన ఆంధ్ర కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ఈ నెల 11 న ఢిల్లీ వెళ్ళనున్నందున వారి విజ్ఞప్తి మేరకు ఈ తేదిని మార్చవలసి వచ్చినదని శ్రీ చెన్నారెడ్డి తెలిపారు.

సంజీవయ్య జ్ఞాపకాల సాధనకై కమిటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (యు ఎన్ ఐ)
కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ దామోదరం సంజీవయ్య స్మారకోపన్యాసాల నిర్వహణకుగాను ఏర్పాటయిన ఒక కమిటీకి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధానపోషకులుగా ఉంటారు.

కరువు ప్రాంతాలలో కష్టాలను భరిస్తున్న ప్రజల నిబ్బరానికి ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (యు.ఎన్.ఐ పి.టి.ఐ)
చర్చలద్వారా సమస్యల పరిష్కరించుకోవాలని, హింసాకాండను విడనాడాలని ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటువాదులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విజ్ఞప్తి చేశారు.

నేపాల్‌లో నాలుగు రోజుల అధికార పర్యటన పిదప అయన ఢిల్లీ విమానాశ్రయంలో స్వల్ప వక్తృత చేసినప్పుడు అయన యీ విధంగా విజ్ఞప్తి చేశారు హింసాకాండద్వారా సమస్యలు పరిష్కరించాలని ప్రయత్నించడం ఏ పార్టీకి రాష్ట్రానికి మంచిదికాదని ఆమె అన్నారు పతిపక్షపార్టీలు తమ స్వంతపార్టీకి చెందిన కొందరు వ్యక్తులు హింసాకాండను ఖండించకపోవడంవల్ల ఆమె ఆశ్చర్యం వ్యక్తపరిచారు రైల్వేలవంటి ప్రజాఆస్తులకు జరుగుతున్న నష్టం వల్ల విచారం వ్యక్తపరుస్తూ తక్షణమే ఏమైనప్పటికీయా పాంతాలకు ఇది దీర్ఘకాలిక నష్టమని ఆమె అన్నారు అన్ని రాజకీయపార్టీలు ఈ అంశాన్ని గూర్చి గట్టిగా యీ విధంగా జరుగకుండా ఆమె ఆలోచించి పరిష్కరించాలని దేశం యీ నాడు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలు. ప్రాంతీయతత్వం-దుర్భిక్షం-తక్కువ రెండేనని శ్రీమతి గాంధీ అన్నారు.

ఆంధ్ర సమస్యపై కేంద్రం తీవ్రరూపు రాజకీయ వ్యవహారాలకమిటి సమావేశాన్ని గూర్చి ప్రస్తావించగా "ప్రయోజకరమైన చర్చ జరిగినది" అని ఆమె సమాధానం చెప్పారు

కరవు ప్రాంతాలలో నిబ్బరంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజలను ప్రధాని ప్రశంసించారు దేశంలోని ప్రజలందరూ యీ కరవు ప్రాంతంలోని ప్రజలకు సహాయం చేయాలని సక్రమ పంపిణీకి తోడ్పడాలని ఆమె విజ్ఞప్తి చేసారు

ప్రాంతీయతత్వం పేరిట సాగుతున్న హింసాకాండను ఎవ్వరూ ఖండించకపోవడంపట్ల ఆమె విచారం వ్యక్త పరిచారు

ఆంధ్రప్రదేశ్‌లో సాగుతున్న హింసాకాండలో అనేక మంది అమాయకులు పాలుకోల్పోయారని అంటూ వారందరి కుటుంబాలకు ఆమె సానుభూతి ప్రకటించారు

సమస్య పరిష్కారానికి మార్గమేమిటని ప్రశ్నించగా ఇక్కడకువచ్చి చర్చలు జరపడమే ఎవ్వరితోనైనా చర్చలకు మేము సిద్ధమేనని ఆమె సమాధానం చెప్పారు

ఏదో ఒక వర్గంతోనే చర్చలు జరిపారని, మరో వర్గంతో చర్చలు జరుపలేదని వచ్చిన వార్తలను గూర్చి ప్రస్తావిస్తూ ఒక వర్గంతో మాట్లాడుతుండగా రెండవ వర్గం వారు వచ్చారని ముందుగా కార్యక్రమం నిర్ణయించకపోవడంవల్ల ఇలాగే నిలబడే వారితో మాట్లాడానని శ్రీమతి గాంధీ అన్నారు ఎవరితోనైనా చర్చలకు సిద్ధమేనని ఆమె పునరుద్ఘాటించారు.

కర్ఫ్యూ విధింపును సవాలుచేస్తూ రిట్
రాష్ట్ర హైకోర్టులో విచారణకు స్వీకారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఫిబ్రవరి 7
విజయవాడలో కర్ఫ్యూ విధింపును సవాలుచేసే రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నేడు న్యాయమూర్తి శ్రీ పి చిన్నపురెడ్డి విచారణకు స్వీకరించారు

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని కర్ఫ్యూ విధించడానికి అధికారమిచ్చే నిబంధనేదీ లేదనీ రక్షణ నిబంధనలలో 66వ నిబంధనను అమలు జరపవలసివచ్చినప్పుడికి చట్టం నిర్దేశించిన పద్ధతిని జిల్లాకలెక్టర్ అనుసరించలేదనీ విజయవాడకు చెందిన న్యాయవాది శ్రీ వి హనుమంతరావు తమ దరఖాస్తులో పేర్కొన్నారు

తాను విజయవాడకు చెందిన ఇతర న్యాయవాదులు జనవరి 24వ తేదీన జిల్లాకలెక్టర్‌ను కలసుకొని ఈ విషయమై వాకబుచేయగా కర్ఫ్యూవిధించడానికి తనకు గల అధికారమేమిటో అయన తెలుపలేదనీ, కర్ఫ్యూ విధిస్తూ జారీచేసిన ఉత్తర్వు నేతం అయిన మూవలేక పోయారనీ దరఖాస్తుదారు పేర్కొన్నారు

ఐదవ క్రికెట్ టెస్ట్: ఇండియా 448 పరుగులకు ఆలౌట్
ఇంగ్లాండ్ 2 వికెట్లకు 41

బొంబాయి ఫిబ్రవరి 7 (యు ఎస్ ఐ పి టి ఐ)
ఇంగ్లాండ్‌తో చివరి క్రికెట్ టెస్ట్‌లో భారత జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో నిన్న ఇంజనీర్, పడేకర్ ప్రతిఘాతంగా ఆడితే నేడు దురాని విశ్వనాథ్ అద్భుతంగా ఆడారు

విశ్వనాథ్ 113 పరుగులు దురాని 78 పరుగులు చేసారు. ఐదవ వికెట్ కు వీరిద్దరు 150 పరుగులు చేసి ఇంగ్లాండ్‌కు వ్యతిరేకంగా కొత్త రికార్డు స్థాపించారు ఇది విశ్వనాథ్ సాధించిన నెంచరీలలో రెండవది మొదటి దానిని ఇతరు తాను పాల్గొన్న మొదటి టెస్ట్‌లోనే 1969-70లో

మిగతా 2వ పేజీలో

రాష్ట్ర విభజన సమస్య పరిష్కారానికై

రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుకు సుబ్బారెడ్డి సూచన

ప్రధానినుండి చర్చలకు ఆహ్వానం అందినట్టు ధ్రువీకరణ

కర్నూలు, ఫిబ్రవరి 7 (పి టి ఐ యు ఎన్ ఐ)
"రాష్ట్రీ విభజన సమస్య పరిష్కారానికి అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమొక్కటే మార్గమని" మాజీ ఉపముఖ్యమంత్రి ప్రత్యేక ఆంధ్ర సారక సమస్యయ సంఘం అధ్యక్షుడు శ్రీ బి వి సుబ్బారెడ్డి నేడిక్కడ అన్నారు

ప్రత్యేక రాష్ట్రం మినహా మరేదీ ఆంధ్ర ప్రజలను సంతృప్తి పరచలేదని ఆయన అన్నారు మరో ప్రత్యామ్నాయం గురించి నాయకులుకూడా ప్రజలకు సత్య జెప్పలేరని ఆయన అన్నారు

చట్టాలను ఉల్లంఘించి, దౌర్జన్య చర్యలకు తలపడమని తాను ప్రజలనెప్పుడూ కోరలేదని శాంతియుతంగా ఆందోళన సాగించాలని ఎల్లప్పుడూ కోరుతూ వచ్చానని ఆయన అన్నారు

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటును దేవుళ్ళుకూడా అడ్డుకోలేరని అంటున్నప్పటికి దౌర్జన్య చర్యలను శ్రీ సుబ్బారెడ్డి వ్యతిరేకించడంవల్ల హైదరాబాద్‌లో అధికార వర్గాలవారు హర్షం ప్రకటించారు

రాష్ట్ర విభజన సమస్యనుగురించి చర్చించేందుకు రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని శ్రీ సుబ్బారెడ్డి అనటం ఆయన వైఖరిలో కొంత మార్పును సూచిస్తున్నదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు

చర్చలకు ఆహ్వాన అందినట్టు ధ్రువీకరణ

అనంతపురం, ఫిబ్రవరి 7, (పి టి ఐ)
మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి సుబ్బారెడ్డిని సంప్రతింపులకై ఢిల్లీకి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆహ్వానించారు

గత రాత్రి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పయివేటు సెక్రెటరీ టెలిఫోన్‌లో తమతో మాటాడారని. తమను చర్చలకై ఢిల్లీకి రమ్మనమని ఆమె ఆహ్వానించినదని బి వి సుబ్బారెడ్డి ధువవరాలు

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమం ప్రజా ఉద్యమమని ఈఉద్యమాన్ని దివిసుండిభువికి దేవుళ్ళు దిగివచ్చినా ఆపలేదని మాజీ ఉప

(మిగతా 2వ పేజీలో

16 నుండి సమ్మెలో చేరాలని తెలంగాణా డ్రైవర్ల నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఫిబ్రవరి 7
ఫిబ్రవరి 16నుండి పాంతంయొక్క సమ్మెలో పాలొనవలసిందిగా తమ తెలంగాణా పాంత సభ్యులకు విజ్ఞప్తిచ్యాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘం నిర్ణయించింది

ఆంధ్ర పాంత డ్రైవరు ఇప్పటికే విరసరికి సమ్మెలో ఉన్నారనీ నగరంతోనవాతనంగానా పాంతంలోని డ్రైవర్లు కూడా తెలంగాణా ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి విజ్ఞప్తిని పురస్కరించుకొని 16వతేదీనుండి సమ్మెలో పాలొనాలని సంఘం అధ్యక్షుడు శ్రీ కెఎమ్ రసూల్ విజ్ఞప్తి చేశారు ప్రత్యేకతెలంగాణాపోరాటకు ఈ సమ్మె తోడ్పడగలదని ఆయన అన్నారు

రాష్ట్రపతి గిరితో చొక్కారావుసమావేశం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7 (పి టి ఐ)
ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీని తిరిగి నియమించాలని తాను కాంగ్రెస్ అధ్యక్షునికి సూచించినట్లువచ్చిన వార్తలను తెలంగాణా నాయకుడు శ్రీ జె. చొక్కారావు నేడు ఖండించారు.

శ్రీ చొక్కారావు నేడు రాష్ట్రపతి శ్రీ వి వి గిరిని కలుసుకుని రాష్ట్రంలో పరిస్థితి గురించి తన అభిప్రాయాలను ఆయనకు వివరించారు

రాష్ట్రవిభజన తప్పక పోవచ్చునని నీలం సంజీవరెడ్డి అభిప్రాయం

హింసాకాండను విడనాడాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఫిబ్రవరి 7
రాష్ట్రీ విభజన ఇప్పుడు తప్పనిసరిగా జరగవస్తున్నదని ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి లోక్‌సభ మాజీ స్పీకరు శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని విభజించక తప్పదని విభజన జరిగి తీరుతుందని ఆయన ఉద్ఘాటించారు

హైదరాబాద్ కేంద్రానికి ముల్కీ నిబంధనలు వర్తింప చేయకుండా ఉండే సమైక్య రాష్ట్రమే ఉత్తమమని తాను భావిస్తున్నా నని శ్రీ సంజీవరెడ్డి స్పష్టం చేసారు

పా పంటి వారికి ఆంధ్రప్రదేశ్ విభజన బాధ కలిగిస్తుందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం రెండు నెలల ముందే తగు చర్యలు గైకొంటే ప్రస్తుత పరిస్థితి వచ్చేది కాదని ఇది దురదృష్టకరమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు

తమ స్వంత రాజధాని నగరంలోనే ఆంధ్రులు రెండవ తరగతి పౌరులుగా పరిగణింపబడటం లేదనే భావన వారిలో వచ్చి ఉంటే సహజంగా వారు పేర్కొటు కోరి ఉండేవారు కాదని అన్నారు "ఇది జరిగితే నేను సంతృప్తి పడతాను నాకు పేర్పాటు అక్కరలేదు" అని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు

ముల్కీ నిబంధనల సమస్యపై ప్రధాని శ్రీమతి గాంధీ తమ నిర్ణయాన్ని ప్రకటించడానికి ముందు చర్చలు జరిపి ఉంటే బాగుండేదని ఆమె ముందు నిర్ణయం ప్రకటించి తరువాత చర్చలు ప్రారంభించారని అప్పటికే ఉద్రేకాలు పెరిగి పోయాయని ప్రజలు ఇప్పుడు తెలిసే వినోరోరణిలో లేదని ఆయన అన్నారు.

మౌలిక సమస్య ఆంధ్ర తెలంగాణా లేక ముల్కీ నిబంధనలు కాదని చెప్పుకొని పోతున్న నిరుద్యోగం ఆర్థికసంక్షోభం కారణమని ఇది ఆంధ్రప్రదేశ్‌లోనే కాక యావత్భారత దేశానికి పరిస్థుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు

ఈ మౌలిక సమస్యలను ముందు పరిష్కరించాలన్నారు

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఉద్రేకాలు పెచ్చు పెరిగిపోయాయని,

(మిగతా 2వ పేజీలో)

కేసుల తుదివిచారణ జరపరాదని హైకోర్టు న్యాయవాదుల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఫిబ్రవరి 7
ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు లేదా నేటినుండి నాలు వారాలపాటు కేసు తుది విచారణ తేదీలను నిర్ణయించవలదని ప్రధాన న్యాయమూర్తిని అర్థించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఏకగ్రీవంగాతీర్మానించింది

కేసులలోని వాది ప్రతివాదులకు తలియు పరచడంద్వారాపుగాఅసంతృప్తంగా పరిణమించినదృష్ట్యా ఆంధ్రప్రాంతానికి చెందిన కేసువిచారణ తేదీలను నిర్ణయించవలదని తీర్మానం తోలిముసాయిదా పేర్కొన్నదికాని తెలంగాణా ప్రాంతంలోని అనావృష్టి పరిస్థితులు కారణంగా ఆ ప్రాంతపు కేసులను కూడా విచారణకు తేదీలు నిర్ణయించవలదని తీర్మానాన్ని సవరించారు

అయినా కేసులుతుదివిచారణకు వచ్చిన పక్షంలో కోర్టును బాయ్‌కాట్ చేయాలనే తలిపాదన వీగిపోయింది

రాష్ట్రవిభజనకై ఉభయ ప్రాంతాల ఎన్.జి.ఓ.ల సమష్టి ఉద్యమం

సంయుక్త కార్యాచరణ కమిటీ ఏర్పాటుకు అవకాశం

మద్రాస్, ఫిబ్రవరి 7 (యు ఎన్ ఐ)
ఆంధ్ర తెలంగాణా ప్రత్యేక రాష్ట్రాల సాధనకై ఉభయప్రాంతాల నాన్‌గెజిటెడ్ ఆఫీసర్లు సంయుక్త కార్యాచరణ కమిటిని ఏర్పాటు చేసుకొనే అవకాశంకలదు

ఆంధ్రప్రదేశ్ ఎన్ జి ఒ సంఘం నాయకులు బుధవారం మద్రాసులో విలేకరులతో మాటాడుతూ ఉభయ ప్రాంతాల ఉద్యోగులు వారి సమస్యలు వేరైనా రాష్ట్ర విభజన అనే ఒకే లక్ష్యాన్ని కలిగి ఉన్నారని తెలిపారు రాష్ట్రవిభజనను సాధించడానికి కలసి పనిచేయగలమని అయన పకటించారు

ఆంధ్ర ప్రాంత ఉద్యోగులు డిసెంబరు 7వ తేదీ నుండి సమ్మె చేసినప్పటికి తెలంగాణా ఉద్యోగులు కూడా ఫిబ్రవరి 16 వ తేదీ నుండి సమ్మెలో చేరగలరని ఆశిస్తున్నామని వెలగొండయ్య తెలిపారు

ఉభయ ప్రాంతాల పక్షాల సోదరులు వరలో విడిపోదలుచున్నారని దీనికి ప్రత్యామ్నాయంగా వేరే ప్రతిపాదనలు చేసినా ప్రజలు సంతృప్తి చెందలేరని అయన అన్నారు

కర్నూలులో ముగ్గురు మహిళలతో సహా 75 మంది అరెస్టు

(ఆంధ్రభూమి విలేకరి)
కర్నూలు ఫిబ్రవరి 7
కర్నూలు రైల్వేస్టేషన్ వద్ద మొన్న సాయంత్రం పికెటింగ్ చేసినవారిలో ముగ్గురు మహిళలతోసహా 75 మందిని పోలీసులు అరెస్టుచేశారు తర్వాత వారిని బెయిల్ పై విడుదల చేశారు.

రెళ్ళరాకపోకలకు అంతరాయం కలుగచేయాలని వయత్నించినకారణంగా నిన్న మరో 20మందిని పోలీసులుఅరెస్టుచేశారు

ప్రత్యేకరాష్ట్రంఏర్పడేవరకు ఆంధ్ర ఎన్. జి. వోల సమ్మె

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభింపచేయాలని నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (పి టి ఐ)
రాష్ట్ర విభజనకు కేంద్రం సమ్మతించే వరకు సమ్మె కొనసాగించాలని ఆంధ్ర ఎన్. జి. వోల సంఘం కార్యవర్గం నిర్ణయం గైకొన్నది.

కార్యవరం ఈ నెల 2 వ తేదీలలో నరసరావుపేటలో సమావేశమై గైకొన్న నిర్ణయాన్ని నేడిక్కడ పకటించారు

సమ్మెలో పాల్గొనని రాష్ట్ర ప్రభుత్వ గజిటెడ్ ఆఫీసర్లను కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను అంతియుతగా పకిడాగ్ జరపడం ఉద్యమాన్ని విరమింతగా ప్రభావితం చేయడం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యకలాపాలను సంఘటితం చేయాలని, పన్నుల చెల్లింపు నిరాకరణ ఉద్యమాన్ని అన్ని విధాల బలపరచాలని కార్యవర్గం తీర్మానించింది.

ఇబ్రాహీంపట్నం స్టేషన్‌పై నాటుబాంబు ప్రయోగం

ఇబ్రాహీంపట్నం రైల్వే స్టేషన్‌పై ప్రత్యేక ఆంధ్ర ఉద్యమకారుల పిన్న బాంబు నాటు బాంబుతో దాడి జరిపారు అయితే కలిగిన నష్టం స్వల్పమని అధికార ప్రతినిధి తెలిపారు

శ్రీశాకుళంజిల్లా వంశధార రైల్వే బ్రిడ్జ్ సీవర్గినుతగులపెట్టడానికి ఆందోళనకారులు యత్నించారు మంటలను రైల్వే సిబ్బంది వెంటనే ఆర్పివేసినందుననష్టం కలుగలేదు

శ్రీకాకుళం జిలాలోనే ఉన్న పోలాకి వద్ద పోస్టాఫీసు రికార్డులను తగులబెట్టి టెలిఫోన్ పరికరాలను ప్రదర్శకులు నష్టం కలిగించారు

గుంటూరుజిలా మంగళగిరిలో కూడా తంతి తపాలా కార్యాలయాలు నిన్న జరిగిన దాడిలో నష్టపడినది

విద్యుచ్ఛక్తి బోర్డు స్థానిక కార్యాలయంపై దాడి

పని మానివేయాలన్న తమ సూచనను సిబ్బంది అంగీకరించలేదన్న ఆగ్రహంతో విద్యుచ్ఛక్తి బోర్డు విజయవాడ కార్యాలయం

(మిగతా 2వ పేజీలో)

విజయవాడలో బాంబు ప్రేలుడు

విజయవాడ ఫిబ్రవరి 7 (యు ఎన్ ఐ)
నేడిక్కడి లబ్బీపేటలో రెండుసార్లు సంభవించిన ప్రేలుళ్ళవల్ల ఆ ప్రాంతమంతా పొగలతో నిండిపోయినది

సమీపనగల టెలిఫోన్ సంబంధిత ఆందోళనకారుల నాటుపనాటు బాంబువల్ల ఈ ప్రేలుడు సంభవించినట్టు భావిస్తున్నారు

ఈ బాంబు ప్రయోగానికై ఉపయోగించిన వస్తువులను పోలీసులు కనుగొన్నట్టు తెలుస్తున్నది

12నుండి నిరవధిక బంద్‌కు విశాఖరేవు కార్మికుల నిర్ణయం

విశాఖపట్నం ఫిబ్రవరి 7 (యు ఎన్ ఐ)
ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 12ను నిరవధికంగా బంద్ జరపాలని విశాఖ పోర్ట్ డాక్ లేబర్‌బోర్డుకు చెందిన 20వేల మంది కార్మికులు నిర్ణయంగైకొన్నారు

ఉద్యమ తీవ్రతకై సమస్యను సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఈ నిర్ణయం గైకొన్నారు.

ప్రత్యేక తెలంగాణా సాధనకై నిరశనదీక్షా ఉద్యమ ప్రారంభం

జంటనగరాలలో 30చోట శిబిరాల ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఫిబ్రవరి 7
ప్రత్యేక రాష్ట్ర సాధనకు తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ నేడు ప్రారంభించిన 24 గంటల రిలే నిరశన దీక్షా కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్షులు డాక్టర్ ఎం చెన్నారెడ్డి తెలంగాణా ప్రాంతపు కొందరు లోక్‌సభ సభ్యులు శాసన సభ్యులు ఇతర నాయకులు దాదాపు 200 మంది పాల్గొన్నారు

జంటనగరాలలో 30 నిరశన దీక్షా శిబిరాలను ఏర్పాటుచేశారు

ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో తెలంగాణా పాంతం పార్లమెంటు సభ్యులు ఎం శ్రీనివాసులురెడ్డి ఎస్ రాజగోపాల్ రావు నగరం వివిధ పాంతాలలో తమ నిరశన దీక్షా శిబిరాలను సందర్శించారు. మరి కొంతమంది లోక్‌సభ సభ్యులు శాసన సభ్యులు ఇతర నాయకులు దీక్షా కార్యక్రమంలో పాలొన్న వారిలో లోక్‌సభ సభ్యులు మర్రిశశిధర్ రెడ్డి రామేశ్వర

(మిగతా 2వ పేజీలో

Godrej
గోద్రెజ్
సికిందరాబాద్ మరియు పరిసర ప్రాంతాలలోని తమ ఖాతాదార్లకు సేవ చేయుటకు సికిందరాబాద్ 125. మహాత్మాగాంధీరోడ్‌లోని తమ మోడరన్ షో రూమ్ పనిచేయు వేళల ప్రకటించుటకు సంతోషిస్తున్నారు.
పనిచేయు వేళలు:
వారం రోజులు: ఉ: 9-30 నుంచి మ: 1-00 గంట
సా: 3-00 నుంచి 7 గంటలు
శనివారాలు: ఉ: 9-30 నుంచి మ: 1-00 గంట
టెలిఫోన్ నెం: 70229
మా అశేషమైన ఖాతాదార్లందరు తమకు కావలసిన మా ఉత్పత్తులన్నిటికి మా సికిందరాబాద్ షో రూమ్‌కు విచ్చేయ కోరుచున్నాము.

పెండ్లిండ సీజన్‌కు ఇప్పుడే వచ్చాయి
ఆధునిక సమూనాలు
బనారస్, కింఖాబ్, ప్యూర్ సిల్క్ ఎంబాయిడిర్డ్, బెంగుళూరు, ఆర్గి, ఫిఫాన్, ఫినాన్
చీరెలు
బనారస్, పరెలపైన
పెండ్లిండ్ల సీజన్‌కు ప్రత్యేక ఆఫర్
10% తగ్గింపు
మీనా బజార్
అబిడ్‌రోడ్ తిలక్‌రోడ్ కార్నర్ హైదరాబాద్ ఫోన్ 46966

పంచాంగం

గురువారం - ఫిబ్రవరి 8

స్వస్తిశ్రీ శాంద్రమాన పరీధావి నామసంవత్సర మాఘ శుక్ల పంచమి ఉదయం గం॥ 11-58 నిం॥ వరకు తదుపరి షష్ఠి రేవతి సాయంకాలం గం॥ 7-07 నిం॥ వరకు తర్వాత అశ్విని వర్జ్యం ఉదయం గం॥ 7-29 నిం॥ నుండి గం॥ 9-02 నిం॥ వరకు.

ఉదయము ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు స్పెక్యులేషన్‌కు క్షౌరంగ సంబంధ విషయములకు గృహ వసతియందు మార్పులు. వ్యాపార సంబంధ విషయములకు శుభము.

మధ్యాహ్న సాయం సమయములు ఏ కార్య ప్రయత్నములకు శుభము కాదు వ్యాపారపు ఒప్పందములు గృహములు భూములు కొనుగోలుచేయుట ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు స్పెక్యులేషన్, బహిరంగ పలకు శుభప్రదమైన నియమాలవు.

వ్యాపార రంగం:- వెండి బంగారములు, స్టాకులు, షేరు యథాతథముగా నుండును. మానెలు, మానెగింజలు ధర హెచ్చును ప్రతి, జనవరి ధర తగ్గును

ఆంధ్రభూమి

గురువారం, 8 ఫిబ్రవరి 1973

ఒక కితాబు : ఒక చీవాటు

దేశం ఈవాళ ప్రధానంగా రెండు ముఖ్యసమస్యలను ఎదుర్కొంటున్నదన్నారు శ్రీమతి ఇందిరాగాంధీ;- అనావృష్టి. ప్రాంతీయ సంకుచితత్వం:- అనావృష్టి ఫలితం కరువుకాటకాలు:- ప్రాంతీయ తత్వ ఫలితం ప్రత్యేకరాష్ట్రి ఉద్యమాలు:- దేశంలో బహుళ ప్రాంతాల కరువుబాధితులకు చక్కని కితాబు యిచ్చారు ప్రధాని:- ఢిల్లీ విమానాశ్రయంలో నిన్నవిలేకరులతో మాటాడుతూ. "కరువుప్రాంతాలలో జనం ఉన్నారే, వాళ్లు చాలా మంచివాళ్లు:- కరువుబాధనూ కష్టాలనూ, ధైర్యంగా, సంతోషంగా, ఎదుర్కొంటున్నారు: వాళ్ళు నాకునచ్చారు:"- అన్నారామె: నిజమేమరి, ప్రకృతిసృష్టించిన కరువు కొంతా, రాజకీయ నాయకులూ, వాణిజ్యవర్గాలవారూ ప్రభుత్వోద్యోగులూ కలిసి సృష్టినున్న కరువు మరికొంతా. రెండూవచ్చి ప్రాణాలు తోడేసున్నవృత్తికి, నోరులేని, దిక్కులేని, ప్రజాసామాన్యం కిక్కురు మనకుండా భరిస్తున్నారు:- అలాంటి గొర్రెల్నిచూస్తే పాలకులకు ఎంతో సంతోషంగా ఉంటుందికదా? అలాంటి కరువు బాధితుల ప్రవర్తన శ్రీమతి గాంధీగారు మెచ్చుకున్నారు - "వాళ్ళు అంత ధైర్యంగా, సంతోషంగా కష్టాల్ని భరిస్తున్నారు కనుక, తక్కిన ప్రజలూ ప్రభుత్వాలూకలిసి, వాళ్లకునహాయం చెయ్యాలి."అన్నారు అణగి మణగి ఉంటేనే [తిండిలేక ఛస్తున్నా] పాలకులకు దయ కలుగుతుంది:- కావలసిన సహాయం చెయ్యకపోయినా, కనీసం "యోగ్యతా పత్రం" యిస్తారు:- "మనకర్మ యింతే"- అనుకుంటున్నారు కరువు బాధితులు: దాన్నే "ధైర్యం" అంటూ మనంగా మెచ్చుకున్నారు ప్రధాని: ఐతే. అన్నారులు "ఉల్లాసం"గా కనిపించారు అమెకు:- కొంచెం విచిత్రమే:- తిండీ నీళ్లూలేని గోచిపాతరాయళ్ళు "ఉల్లాసం"గా కనిపిస్తారా ఎక్కడైనా? "అంతేలే పేదలగుండెలు: అశ్రువులే నిండిన కూడలు"-అలా మౌనంగా బాధపడుతూ తిండిలేక కృశించడంకంటె వాళ్లకు మార్గాంతరంఏముంది?

అలాంటివాళ్ళు సర్కారువారికి సమస్యకాదు:- వాళ్ళు దిక్కూమొక్కూలేని అమాయకులు. అజ్ఞానులు. అర్భకులు:- వాళ్ళను మెచ్చుకున్నారు ప్రధాని:- ప్రాంతీయతత్వంతో ఉద్యమాలు నడిపిస్తున్నవారితోనే గొడవగాఉంది:- అంచేత వాళ్ళవైఖరిని ఘాటుగా విమర్శించి గట్టిగా చీవాట్లు పెట్టారు:- "దౌర్జన్య చర్యలూ, హింసాకాండా, చూస్తూంటే చికాగాఉంది:- వ్యక్తిగత సమస్యలుగాని, రాష్ట్ర సమస్యలుగాని హింసా దౌర్జన్యాలద్వారా పరిష్కారం కానేకావు: అలాంటివి ఆ రాష్ట్రాలకి వ్యక్తులకూ మంచివికావు," అన్నారు:- అమేరకు అక్షరాలా నిజం: హింస, దౌర్జన్యం, అన్తిపాసుల విధ్వంసం,- అవన్నీ హేయమైన నికృష్టమైన చర్యలు: కనీస మానవత్వానికే వ్యతిరేకమైనవి:- విమానాశ్రయంలో విలేకరులు ప్రధాని శ్రీమతి గాంధీగారిని ఆంధ్రలో ఉద్యమం గురించి అడిగారు - "సమస్యను పరిష్కరించే మార్గామేమిటి?" అని ప్రశ్న వేశారు:- ప్రధాని సమాధానమిచ్చారు:- హింసనూ. దౌర్జన్యాన్ని ఖండించారు:- అంతవరకూ బాగుంది:- సమస్య పరిష్కారం గురించి ఏమీ చెప్పకుండా దాటవేశారు:- "నిదానంగా చూద్దాం:- తొందరేముంది?"- అనే పద్ధతిలో మాటాడారు:- వేర్పాటు ఉద్యమాన్ని నడిపిస్తున్న ఆంధ్ర కాంగ్రెస్ నాయకుల్ని తానే పిలిపించి మాటాడే ఉద్దేశం ప్రధానికిఏకోశానాలేదని స్పష్టంగాతెలిసిపోయింది. "వాళ్ళు మొట్టమొదట ఉద్యమానికి స్వస్తి చెప్పాలి - అక్కడ శాంతి ఏర్పడాలి:- అప్పుడు చూద్దాం" అన్నారు ప్రధాని:- తనతో మాట్లాడాలని ఆంధ్ర నాయకులెవరైనా అనుకుని, విన్నవించుకుంటే మాట్లాడడానికి తనకు అభ్యంతరం లేదన్నారు ఆమె:- మొత్తంమీద రాష్ట్రంలోని పరిస్థితులు ప్రధానికి అసహ్యంగా ఉన్నాయనేది స్పష్టమైంది:- యిలా ఎంతకాలం నడిచినా. ప్రధానిలో కదలికరాదు:- ఆ సంగతే చెప్పేశారు:- రాష్ట్రంలోని ఉభయప్రాంతాలవారూ ఎంతగా అరచి గీపెట్టినా. ప్రధానికి చీమకుట్టినట్లయినా లేదనేది స్పష్టం:- యిదే విషయాన్ని కాంగ్రెస్ ప్రెసిడెంట్ డాక్టర్ శంకరదయాళ్‌శర్మగారుకూడా కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు:- కేంద్రమంత్రివర్గం రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానంతరం డాక్టర్ శర్మగారు [సమావేశంలో ఆయనకూడా పాల్గొన్నారు.] విలేకరులతో ముచ్చటిస్తూ, "ఆంధ్ర వేర్పాటు కాంగ్రెస్ నాయకులు వాళ్ళంతటవాళ్ళు బేషరతుగా ఢిల్లీవచ్చి, సంప్రదింపులు జరపడానికి అంగీకరిస్తేగాని, సమస్యకు పరిష్కారం గురించి ఆలోచించే ప్రసక్తిలేదు." అని ఖచ్చితంగా అనేశారు:- "సమస్య గురించి ఆలోచించవలసిన ఖర్మ మాకేపట్టింది!" అన్నట్టు మాటాడారు - దర్జా, అధికార దర్పం, అలా ఉండాలి:- మొగల్ పాడుషావలె ఆజ్ఞాపించే అధికారం మధ్యలో యీ "శంకరదయ ఖునికి ఎట్లా వచ్చినది?"- అంతేమరి:- వచ్చింది:- ప్రధాని అనుగ్రహం ఉండాలిగాని అధికారానికి కొదువ ఉంటుందా?

అదీ సంగతి- "పరిష్కారం గురించి ఆలోచించే ప్రసక్తి లేదు." పూర్వం బ్రిటిష్ సామ్రాజ్యవాదులు యిలాగేమాటాడేవారు: ఇప్పటికే నాలుగు దశాబ్దసమాసాలు గడిచాయి:- అంతూదరీ లేనంతగా:- హింస. దౌర్జన్యం, రౌడీచర్యలు. బాటిని అందరూ నిందుగా ఖండిస్తారు:- పోగా రాష్ట్రాన్ని విభజించాలని రెండుప్రాంతాలవారూ బలీయంగా కోరుతున్నారుకదా:- అదీ మూలసమస్య:- అవిషయం పట్టించుకోకుండా కేంద్రం ఎంతకాలం కాలక్షేపం చేస్తుంది:- ప్రధాని ఎంతకాలం తప్పించుకోగలరు:- ఆలస్యం చేసినకొద్దీ అశాంతి తప్పదు:- ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ సమస్యకాదు:- దీనిని పరిష్కరించకపోతే మొత్తం జాతీయార్థిక వ్యవస్థ దెబ్బతింటుంది;- హింసనూ యింతగా ఖండిస్తున్న ప్రధాని పోలీసు కాల్పులలో మరణించిన అమాయకుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించడానికికూడా నిన్నటివరకూ ఎందుకు నిరాకరించారు? ఎన్నెన్నో అమాయిత్యాలుచేస్తూ, చివరకు మహిళలపై అఘాయిత్యాలకు తలపడుతున్న సి. ఆర్. పి. ముష్కరుల "సేవ"ను శ్రీమతి గాంధీ అభినందించడం ఘోరంకాదా?- సర్కారు ఆస్తులు అనగా "జాతి ఆస్తులు"-ధ్వంసం చేయడం క్షంతవ్యంకాదు:- ఐతే, ఒక చిన్న ప్రశ్న:- కిడచిన 25 సంవత్సరాలలో కాంగ్రెస్ పాలకులు హింస దౌర్జన్యాలకు తప్ప మరి దేనికైనా లొంగారా?- ప్రజాస్వామ్య పద్ధతులలో, శాంతియుతంగా, సహేతుకంగా ప్రజలు ఏది అడిగినా. ప్రాధేయపడినా, ప్రజల్ని కనికరించి, దుర్భాషలాడి, తిరస్కరిస్తారు:-ప్రజా సంస్థలను. పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతులను తోసి పారేస్తారు:- హింసా దౌర్జన్యాలకు మాత్రం ప్రతిసారీ తలవంచి, ఎలాంటి కోర్కెలనైనా తీరుస్తారు:- హింసనూ, అరాచకాన్నీ, ప్రజలకు సేర్చిందెవరు:- మన రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా ప్రధాని యింకా మొండితనం వదలకపోతే. అరాచకాన్ని ప్రోత్సహించడం కాదా:- తెగేదాకా లాగడానికి ప్రధాని నిశ్చయించుకున్నారు;- దేనికి? అది ఏరకం విజ్ఞత?

తంతితపాలాశాఖ సాంస్కృతిక పోటీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 7

తంతితపాలాశాఖ ప్రాంతీయ సాంస్కృతిక పోటీలలో నేడు రెండవరోజు జరిగిన పోటీల ఫలితాలివి.

తబలా: జ్ఞానేశ్వర్‌కు ప్రథమ బహుమతి టి నరసింహారావు ఎస్ జగన్నాథులకు ద్వితీయబహుమతి లభించాయి

హిందుస్తానీ లలితసంగీతం: కె శ్రీనివాస్‌కు ప్రథమబహుమతి బి నారాయణ స్వామికి ద్వితీయబహుమతి ఆర్ బాబుకు తృతీయబహుమతి లభించాయి.

హిందుస్తానీ జానపదగేయాలు: బి నారాయణస్వామికి మొదటి బహుమతి డి జవాన్ నరసు, ఎస్ ఎల్ నరసింహన్‌కు ద్వితీయబహుమతి, బి వెంకటరావుకు తృతీయబహుమతి లభించాయి

భరతనాట్యం: సత్య ప్రియకు ప్రథమ బహుమతి, సుజాతకు రెండవ బహుమతి లభించాయి

కథక్: లింగమ్‌కు ప్రథమబహుమతి కృష్ణబాలకు ద్వితీయబహుమతి లభించాయి

బృందనాట్యం: కె భూపాల్‌రెడ్డి అండ్ పార్టీకి ప్రథమబహుమతి, బి గోపాల్ అండ్‌పార్టీకి ద్వితీయబహుమతి ఎస్ లింగం అండ్‌పార్టీకి తృతీయబహుమతి లభించాయి

రేపు సాయంత్రం రవీంద్రభారతిలో జరిగే ఉత్సవంలో శ్రీమతి లక్ష్మీకాంతారెడ్డి బహుమతి ప్రదానంచేస్తారు.

ఉత్తమ గ్రంథ రచనకు ప్రోత్సాహం

యునెస్కో ఎగ్జిక్యూటివ్ బోర్డు మాజీ అధ్యక్షుని సూచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7 (పి టి ఐ)

ఉత్తమ రచనలు వెలువడడం కొరకు భారతదేశచరిత్రను పోత్సహించవలసిన అవసరతను గూర్చి యునెస్కో ఎగ్జిక్యూటివ్ బోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీ ప్రేమ్ కిర్పల్ నొక్కి చెప్పారు.

నిన్న రాత్రి సిటీలో విమలాని స్మారకోపన్యాసం కార్యక్రమంలో పసంగిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు

భారతదేశ ప్రచురణ రంగం. పుస్తక విక్రయదారుల సమాఖ్య ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది

శ్రీ కిర్పల్ 'బుక్స్‌ఫర్ క్వాలిటీ అండ్ రీడ్' అనే అంశంపై పసంగిస్తూ రచయితలకు అవసరమైన సదుపాయాలనుకలుగజేయాలని సలహా ఇచ్చారు.

ఈ సందర్భంలో ఆయన అంతర్జాతీయ పుస్తక సంవత్సరంలో కొన్ని దేశాలు తమ రచయితలకు చేయబూనుకున్న సహకారాల విషయం పస్తావించారు.

పాఠ్యపుస్తకాల జాతీయకరణలో కలిగే పరిణామాలు అభివృద్ధి పరచడానికి తీవ్ర యత్నంలో అవసరమైన సలహాలను యివ్వడానికి జాతీయ స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

తంతి తపాలాశాఖ సాంస్కృతిక పోటీల కార్యక్రమానికి టెలిఫోన్స్ జిలా మేనేజర్ శ్రీ వి కె రాయ్ చౌదరి సతీమణి శ్రీమతి బాబీరాయ్ చౌదరి ఈనెల 6వ తేదీన నారాయణగూడలోని టె ఏం సి ఎల్ ప్రాంగణంలో ఆవిష్కరించినప్పటి దృశ్యం

రాష్ట్ర విభజనకై జరుగుతున్న ఆందోళన మరింత బలపడేవరకూ వేచి ఉండటం పెద్ద తప్పిదం

ప్రధాని ఇందిరాగాంధీకి క్విట్ ఇండియా వీరుడు పట్వర్ధన్ హెచ్చరిక

పూనా ఫిబ్రవరి 7 (యు ఎన్ ఐ)

ఆంధ్రప్రదేశ్ విభజనకై జరుగుతున్న ఆందోళన మరింతగా పెచ్చుపెరిగిపోయేట్లు చేసి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తన తండ్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఇదివరలో చేసిన తప్పునే మరల చేయవేంటటం తగదని ప్రఖ్యాత స్వాతంత్రోద్యమ నాయకుడు 1942లోని క్విట్ ఇండియా ఉద్యమ పర్యాయపీరుడు శ్రీ అచ్యుతరావు పట్వర్ధన్ హెచ్చరించారు.

ఇదివరలో పరమ శాంత పయక రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడటానికి ముందు ఆంధ్ర ప్రాంతంలో ఆందోళన జరిగిన రీతిగానే ఇప్పుడు మరింత పెచ్చు స్థాయిలో ఆందోళన జరుగుతున్నదని ఆయన అన్నారు

ఇదివరలో శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఈ పాంతంలో వాసవానికి అంతర్యుద్ధం వంటి ఆందోళనకు అవకాశం కలించి తప్పు చేశారని తాను భావిస్తున్నట్టు శ్రీ పట్వర్ధన్ తెలియ జేశారు

శ్రీ పట్వర్ధన్ 69వ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్ష లందించ వచ్చిన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పై అభిప్రాయాలు వ్యక్తం చేశారు

ఇప్పుడు ఆంధ్ర పాంత ప్రజలు తమ కోర్కెలను ప్రభుత్వం సమ్మతించేటు ఒత్తిడి తెస్తేందుకు మరింత శక్తిని సమకూర్చుకొనేవరకూ కేంద్ర ప్రభుత్వం వేచి యుండిదలచినట్టు కనబడుతున్నదని ఆయన అన్నారు

పాముఖ్యం అంతకు ఇవ్వనవసరంలేని రాజకీయనాయకులు తమ కోర్కెలు సాధించుకొనటానికై అన్యాయార్థితమైన దలన్నీ విరజిమ్మటం సుదాయకమైన వస్తువుగా కనిపించవచ్చునాని ప్రజలకు ఇటి ఉద్యమంవల్ల తీరిని కష్టనష్టాలకలుగుతాయి అని శ్రీ పట్వర్ధన్ హెచ్చరించారు

చిన్న రాష్ట్రాల ఏర్పాటు చేయటం విషయంలో దేశ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వటంవల్ల బాలా సంవత్సరాలుగా దేశానికి నష్టం కలుగుతున్నది చిన్న రాష్ట్రాలు ఏర్పాటు చెయటం జరగదని నాయకులు నిరాకరణచేసే చెబుతూనే ఉన్నప్పటికీ తూర్పుపశ్చిమ ప్రాంతాల చిన్నరాష్ట్రాలను ఏర్పాటు చెయక తప్పు లేదని ఆయన అన్నారు

భాషా పయుక్త రాష్ట్రాల ఏర్పాటు చేయటాన్ని వ్యతిరేకించిన వారిలో శ్రీ పట్వర్ధన్ ఒకరు.

కేంద్ర మంత్రివర్గ విస్తరణను గురించి శ్రీ పట్వర్ధన్ ప్రస్తావిస్తూ నాయకులకు అనుకూలించే రీతిగా పదవులు మారిపోతుంటాయనే విషయాన్ని 1973లో నైనా ప్రజలు గమనిస్తారనివిశ్వసిస్తున్నాను తమ మార్పులవల్ల పొరబాటున ప్రజలకేదైనా మేలు జరిగితే నాయకులు విచారిందనక్కరలేదని శ్రీ పట్వర్ధన్ ఉత్సాహంగా అన్నారు

ప్రస్తుతం కోయంబత్తూరులో నివాసం ఏర్పాటు చేసుకున్న శ్రీ పట్వర్ధన్ జీవితంలో వైద్యపరీక్షలన్నీ పూర్తి చేయించుకొని తిరిగి వెళ్లగలరని వెల్లడిస్తూ ఇక్కడ అగిన సందర్భంగా పత్రికా ప్రతినిధులతోమాటాడుతూ పైవిషయాలు చెప్పారు

ఎన్.జి.వోల సమ్మె

(1వ పేజీ తరువాయి)

లోకి ఆందోళనకారులు ప్రవేశించిరికార్డులు తగలబెట్టారు

ఆ విధ్వంసం జరిపింది మంటలను ఆర్పివేసి అధికారులు వదలి వెళ్లిపోయారు

విజయవాడ పశువైద్యశాల సమీపంలో ఉన్న పశుసంవర్ధక శాఖ ఆందోళనకారులు ఆగ్రహంతో దగ్ధం చేశారు

నిన్న రాత్రినుండి పశు మధ్యాహ్నం వరకు విజయవాడకు ఇతర పాంతాలకు మధ్య టెలికమ్యూనికేషనుపూర్తిగాఆపివేస్తున్నామని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారుల విధ్వంసక చర్యలే కారణమని అధికారులు చెప్పారు

గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌రద్దు

ఆంధ్ర పదేశలో రైళ్ళ రాకపోకలు ఇప్పటికే ఏ మాత్రం మెరుగు కాకపోతేగా మరింతగా క్షీణిస్తున్నాయి

గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను నిరవధికంగా రద్దుచేశారు.

సికింద్రాబాద్-విజయవాడ ప్యాసింజరును మధ్యలో స్టేషన్‌నుండే వెనుకకుపంపిస్తున్నారు

బెంగుళూరు-సికింద్రాబాద్ ప్యాసింజర్ బెయిన్‌సుకూడా నిన్నటి నుండి రద్దు చేశారు. మరి పెద్దప్యాసింజర్ ట్రెయిన్లు రద్దయినట్లు అధికార ప్రకటన వెలువడుతున్నది

దోనకొండ గుంటూరు పీటర్‌గేజ్ మార్గంలోని కావలిప్యాపురం. సంతమాగులూరు సేవనస్తుమ్య వట్టాలను ఉద్యమకారులు తొలగించారు చందూరు స్టేషన్‌పై దాడి జరిపి విద్యుదుపకరణాలనుధ్వంసం చేశారు

సుబ్బారెడ్డి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి టి. వి. సుబ్బారెడ్డి గతకొంత కాలంగా పడిపోతూ వస్తున్నారు

త్యాగాలతో కమిటీలతో ఉద్యమాన్ని నడిపి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించి తీరగలమని ఇక్కడ బహిరంగ సభలో పసంగిస్తూ ఆయన అన్నారు.

ఉద్యమంలో పాల్గొంటున్న యువకులు విద్యార్థులు హింసా చర్యలకు దిగరాదని ఆస్తులను ధ్వంసం చేయరాదని ఇటి నిర్వాసక చర్యలవల్ల ఉద్యమానికి కీడు జరుగుతుందని సుబ్బారెడ్డి తెలిపారు

ఉద్యమాన్ని మూసివేసే కేంద్రం ముందు ప్రత్యేక సౌకర్యాలను పొందవచ్చని చెప్పే వారి మాటలనుకాని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి గురించి విభజాన్ని తేవడానికి వారి సూచనలను కాని ఏ నాయకులు ప్రజలను నుబ్బారెడ్డి కోరారు

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని గురించి మాత్రమే పధానిలేక రాష్ట్రపతితో చర్చించడానికి తాము ఢిల్లీ వెళ్ళగలమని ఆయన స్పష్టం చేశారు

కాంగ్రెస్ ఒక్కటే ఆంధ్ర పాంతానికి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిపెట్టగలదని ఆంధ్ర పాంతంలోని కాంగ్రెస్ తరి పక్షాలను నడవలు కోసి ప్రధాని తమ నాయకత్వాన్ని బలహీనపరచకూడదని తాము విశ్వసిస్తున్నామని ఆయన అన్నారు

సైన్యాన్ని వి ఆర్. వి ని వినియోగించి ఆంధ్రలోని ఉద్యమాన్ని కేంద్ర ప్రభుత్వం అణచివేయలేదనికూడా ఆయన అన్నారు.

మున్సిపల్ సహకార యూనియన్ అధ్యక్షునిగా ఎస్. యాదగిరి ఎన్నిక

హైదరాబాద్ ఫిబ్రవరి 7

ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ సహకార యూనియన్ సర్వసభ్య సమావేశం నేడిక్కడ జరిగినది

యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీఅజయ్య అధ్యక్షత వహించారు

అధ్యక్షుడు శ్రీ టి గోవిందసింగ్‌పై శ్రీయుతులు కె రాజయ్య, ఎం దానయ్య ప్రవేశపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని సమావేశంలో ఆమోదించారు

శ్రీ గోవిందసింగ్ సెలవే శ్రీ ఎస్ యాదగిరి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు

సంజీవరెడ్డి విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

ఆంధ్రలో ప్రజా వెల్లువ ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నదని అలాంటప్పుడు రాష్ట్రాన్ని విభజించక తప్పదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ప్రస్తుత పరిస్థితికి ఎవరు బాధ్యులు? ఆందోళన తొలిదశలో ఇది అంతా సాధ్యమయ్యేదా? ఇప్పటికైనా జరిగిన పొరపాటు ఏమిటి? ఇందిరాగాంధీ యీ దేశాన్ని ఎంతగా పేమిస్తున్నారో నేనూ అంతగానే పేమిస్తున్నాను దేశ ప్రయోజనాలకు వ్యతిరేకమైనది ఏదీ నేను చేయను ఇందిరాగాంధీపై నాకు కక్ష లేదు పిల్లాడు లేదు నేను సామాన్య రైతును" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు

పర్యటన గ్రామీణప్రాంతంలో జీవనం దుకు కేంద్రాన్ని విమర్శిస్తూ ఇప్పటికీఆంధ్ర తెలంగాణా నాయకులు తూర్పును పర్వతాల ద్వారా పరిష్కారం తుదుర్చుకోవచ్చునని ఆయన అన్నారు. హింసాకాండను విడనాడాలని అన్నివర్గాలవారికి విజ్ఞప్తి చేసారు

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా ఆర్థిక సంక్షోభం తప్పదని ఆయన హెచ్చరించారు

రాజకీయ రంగంలో ఆంధ్ర విజయం సాధించిన ప్రధాని ఆర్థిక రంగంలో పరితాలు సాధించలేక పోయారని ఆయన అన్నారు

రాష్ట్రాన్ని రెండు రాష్ట్రాలుగా విభజించాలా లేక మూడు రాష్ట్రాలుగా విభజించాలా అని ప్రశ్నించగా పప్పుకింద పడినప్పుడు ఎన్ని ముక్కలౌతుందో చెప్పలేమని శ్రీ సంజీవరెడ్డి సమాధానంచెప్పారు

విద్యార్థి నాయకుల అరెస్టులపై ఖండన

సికిందరాబాద్ ఫిబ్రవరి 7

సికిందరాబాద్ కేంద్ర విద్యార్థి యువజన కార్యాచరణ సమితి సమన్వయ కార్యదర్శి శ్రీ ఏం ఎ బేగ్, పర్యాలంగ కమిటీ సభ్యులు శ్రీ జె సుందరస్వామి, శ్రీ యస్ రాములను మొన్న సికిందరాబాద్ "బంద్" సందర్భంగా బస్సులపై రాళ్ళు రువ్వారని ఆరోపణపై పోలీసులు అరెస్టు చేసినందుకు సికిందరాబాద్ కేంద్ర విద్యార్థి యువజన కార్యాచరణసమితి అధ్యక్షుడు శ్రీ యం సురేష్‌బాబు ఉపాధ్యక్షుడు శ్రీ కె జీవన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి యస్ శ్రీనివాసరావు సంయుక్త కార్యదర్శి శ్రీ జి అరిజయేయులు, ఎ సురేష్ తదితర విద్యార్థి నాయకులు ఒక పత్రికా ప్రకటనలో ఖండించారు

హైదరాబాద్ జిలా టెలిఫోన్స్ వినియోగదారుల సంఘం

హైదరాబాద్ ఫిబ్రవరి 7

టెలిఫోన్ వినియోగదారుల ఇబ్బందులను గూర్చి పరిశీలన జరిపే నిమిత్తం నేడు అసెంబ్లీగుండ్లలో టెలిఫోన్‌వినియోగదారుల సమావేశం జరిగింది. కీలక ఇన్సెంటివ్‌లో లోపాలు తగిన పోటీను లేకుండా టెలిఫోన్ కనెక్షనులు అందచేయడం ఒక్కసారి పెట్టుబడిలో జాప్యం మున్నగు విషయాలను గురించి ఈ సమావేశంలో చర్చించారు వాళ్ళు పారిశ్రామిక సంస్థలకు ఎదురొక్కటున్న సమస్యలను దృష్టిలో ముఖ్యంగా చర్చించారు

ఈ సమావేశం "తెలంగాణ సమస్యలు" యత్నాలు పొగుచేయడుకు హైదరాబాద్‌జిల్లా టెలిఫోన్ వినియోగదారుల సంఘం పేరిట ఒక అడ్‌హాక్ కమిటీని బుధవారం మానస అధ్యక్షుడుగాఏర్పాటు చేసారు కమిటీ అధ్యక్షుడి దీనికి కన్వీనర్ సభ్యులుఎం ప్రభాకర్, సర్దార్ మంగళ్‌సింగ్, రామచంద్రం, మహమియాన్, హబీబుకిరీ, మహమ్మద్ ఖాన్, ఠాకూర్ రాయ్ పసాద్ పాలిబ్రదర్స్ మిన్ ఎస్ ఎం, రామస్వామి కరీంనగర్ ఎస్, దశరథ్,

క్రీడాభూమి

ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేసిన విశ్వనాథ్, దురాని బ్యాటింగ్

(1వ పేజీ తరువాయి)

ఆస్ట్రేలియాకు వ్యతిరేకంగా కాన్పూర్‌లో పాల్గొంటాడు

నేడు విశ్వనాథ్ ఆట ప్రేక్షకులను తన్మయులను చేసింది ఇంగ్లాండ్ బౌలర్‌లలో అందు ఎవరినీ లెక్క పెట్టకుండా అతని సెంచరీలో 18 బౌండరీలు ఉన్నాయి ఇంగ్లాండ్ కుడివ న్యూబాల్ తీసుకోగానే కవర్ బౌలింగ్‌లో అతడు సిక్సర్ సాధించాడు

దురాని విశ్వనాథ్‌కు తోడుగా ఉండి అతనికి సమ ఉజ్జీగా ఆడాడు ఇతడి 78 పరుగులలోను 10 బౌండరీలు రెండు సిక్సర్‌లు ఉన్నాయి బౌండరీలు సిక్సర్‌లతో ఇతడు ప్రేక్షకులను ఉత్తేజపరచాడు

బాగాతిట తన మొదటి ఇన్నింగ్స్‌లో మొత్తం 448 పరుగులు చేసి ఆలౌట్ అయింది ఇంగ్లాండ్ బౌలర్లలో అర్నాల్ 3 వికెట్లు కెనిఫిల్డ్ 3 వికెట్లు సాధించారు

ఆ తరువాత ఇంగ్లాండ్ తన బ్యాటింగ్ ప్రారంభించి నేడు రెండవరోజు ఆట ముగిసే సమయానికి 41 పరుగులు మాత్రమేచేసి 3 వికెట్లు కోల్పోయి క్లిష్టపరిస్థితి నెదుర్కొంటోంది.

కెప్టెన్ టానిలాయిస్ టాసెనింగ్‌బ్యాట్స్‌మన్‌గా వచ్చి ఒక్క పరుగు చేయకుండానే ఆలిడ్ ఆలీ బౌలింగ్‌లో అవుటయ్యాడు లోప్ 10 పరుగులు చేసి చంద్రశేఖర్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. నాట్ 6గురు పరుగులతోను అండర్‌వుడ్ ఒక్క పరుగుతోను బ్యాటింగ్ చేస్తున్నారు.

స్కోరు వివరాలు:

ఇండియా మొదటి ఇన్నింగ్స్: ఇంజనీర్ సి లోప్ బి కెన్నిస్టీలు 121 గవాస్కర్ బి కెన్నిస్టీలు 4, వెంకటేశ్ సి ఓల్డు బి, కిర్కెనిషా 67 దురాని సి ఓల్డు బి, కిర్కెనిషా 73, పటౌడి బి. అండర్‌వుడ్ 1 విశ్వనాథ్ బి అర్నాలు 113, సోల్కర్ బి కెనిస్ బి కెనిస్టీలు 6, ఆలిడ్ ఆలీ సి లోప్ బి అర్నాలు 16, వెంకటరాఘవన్ నాట్ ఔట్ 11 జడేజా బి అర్నాలు 0, చంద్రశేఖర్ బి ఓల్డు 8. ఎక్స్‌ట్రాలు 14 మొత్తం 448

వికెట్ పతనం: 1-55, 2-217, 3-267, 4-321, 5-371, 6-396, 7-421, 8-435 9-450

బౌలింగ్ అర్నాల్డ్ 21-3-64-3, కెనిస్టీలు 21-2-2-78-3, అండర్‌వుడ్ 26-6 6-100-1 గ్రిగ్ 22-7-62-0 బోతాక్ 26-7-69-1, బి కెన్నిస్ షా 28-2-67-0

ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్ కెనిస్ బి ఆలిడ్ ఆలీ 0, లోప్ సి ఆలిడ్ ఆలీ బి. చంద్రశేఖర్ 10 టాల్ బ్యాటింగ్ 29. అండర్‌వుడ్ బ్యాటింగ్ 1 ఎక్స్‌ట్రాలు 1 మొత్తం 20 వికెట్లకు 41.

వికెట్ పతనం 1-0, 2-38 ఆలిడ్ ఆలీ 5-1-18-1 సోల్కర్ 2-1-10-0 జడే 6-2-5-0. చంద్రశేఖర్ 8-0-16-1

నిరహారదీక్షల ఉద్యమం

(1వ పేజీ తరువాయి)

రావు తులసీరామ్ నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బి రామ్‌జేవ్ శాసన సభ్యులు కె. వి కృష్ణ, ఎస్. వెంకటాచారెడ్డి మాజీ మంత్రి డాక్టర్ ఎం. ఎస్ లక్ష్మి నరసయ్య ఉన్నారు

మోజంజాహీమార్కెట్ వద్ద కం అలీ జాబితాలో డాక్టర్ ఎం చెన్నారెడ్డి నేడు ఉదయం 7 గంటలకు నిరాశన దీక్ష పూనారు. పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన తెలంగాణా ప్రాంతంలో కొనసాగే ఈ నిరశన దీక్ష ఉద్యమంలో దాదాపు 80 లక్షల మంది పురుషులు, స్త్రీలు, యువకులు పాల్గొంటారని బారు 1969లో ప్రారంభించిన ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని తిరిగి చేపడతారని తెలిపారు

ప్రత్యేక రాష్ట్రసాధనకు తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ తలపెట్టిన ఆందోళన కార్యక్రమంలో నిరశన దీక్షలు మొదటి భాగం మాత్రమే. నేటి నిరశన దీక్షా కార్యక్రమాన్ని ఫోరమ్ అధ్యక్షులు డాక్టర్ ఎం చెన్నారెడ్డి హెచ్చరించారు ఆయనకు అభిమానులు పూలమాలలు వేశారు నగరంలోని ఒక్కొక్క మునిసిపల్ వార్డులో ఒక్కొక్క శిబిరంచొప్పున హైదరాబాద్‌లో 33. జిలాం పరాబాద్‌లో 7 శిబిరాలను ఏర్పాట

లావోస్, కాంబోడియాలు శాంతి విస్తరించాలని ప్రధాని ఇందిర ఆకాంక్ష

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ.)

వియత్నాంలో యుద్ధవిరమణ ఏర్పడిన తీరునుబట్టి కొత్త ఉద్రిక్తతలు ఏర్పడవచ్చని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సందేహాన్ని వ్యక్తం చేశారు

ఈ యుద్ధ విరమణ మనలో ప్రమతిభావాన్ని కలిగించరాదని నిన్న ఉదయం ఐక్య ఆసియా మహాసభలో ఆమె చెప్పారు.

ఆసియారాష్ట్రాలు వియత్నాంలో యుద్ధ విరమణ వల్ల కలిగిన అవకాశాలను వినియోగించుకొని నిర్మాణాత్మకమైనచర్యలను తీసుకోవాలని. వియత్నాంపునర్నిర్మాణానికి తోడ్పడాలని ప్రధాని కోరారు వియత్నాం యుద్ధవిరమణను లావోస్ కాంబోడియాలకు కూడా విస్తరించాలని ఆమె అన్నారు

వియత్నాం ప్రజలు ఇన్ని సంవత్సరాలుగా యుద్ధంలో అనుభవించిన కష్టనష్టాలను ప్రస్తావించారు ఇదే యుద్ధం ఎడతెరవిలేని బాంబింగ్ యూరోపియన్‌లమీద జరిగిఉంటే సహించిఉండేవారా? అని ప్రధాని అన్నారు.

యుద్ధపర్యవసానాలు ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు వ్యతిరేకమనిఆయా దాలఉత్పత్తిదార్లకు ఈ సిద్ధాంతాలతో నిమిత్తం లేదని అందువల్ల సుస్థిరమైన శాంతిసాధన క్లిష్టమైపోతున్నదని ప్రధాని అన్నారు

తాము ప్రసంగించిన అనంతరం కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీమతిగాంధి వియత్నామ్, ప్రజలు తమదేశాన్ని పునర్నిర్మించుకొనడానికి అవసరమైన సిబ్బందిని సామగ్రిని సరఫరా చేయాలని తమకు ఎట్టిసహాయం కావాలో వారే నిర్ణయించుకొనవలసి ఉంటుందని తెలిపారు

ఆగ్నేయఆసియాను తటస్థ ప్రాంతంగా చేసే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అన్న ప్రశ్నకు ఆసియాఖండం శాంతికి సహకారానికి నిలయంగా భాసిల్లాలని భారతదేశం వాంఛిస్తున్నదని వియత్నాంలో యుద్ధవిరమణ అనంతరంకూడా పరిస్థితులు నిలకడగా లేవని ఈ యుద్ధవిరమణసుస్థిర శాంతికి తోడ్పడాలని తాము ఆశిస్తున్నామని ప్రధాని అన్నారు

వియత్నాంనుండిఅమెరికా సైన్యాన్ని ఉపసంహరించడం శాంతిసెంకొల్పడానికి ఉద్దేశించిన మొదటిచర్యఅని ప్రధాని హర్షాన్ని వ్యక్తంచేసారు. విదేశీసైన్యం ఉనికి మరొక దేశపు సైన్యాన్నికూడా ఆకర్షించగలదని ఆమెఅన్నారు

ఆసియాదేశాలు అభివృద్ధి అవసరాలు రాజకీయ పోర్పుశీమీకరణాలలోఅభివృద్ధి సాధనకు దేస్తున్నకృషి, తమ సర్వసత్తాక ప్రతిపత్తిని రక్షించుకొనడానికి చేసే వయత్నాలు ఆసియాలో కొత్త జాగృతికి చిహ్నమని పశ్చిమరాజ్యాలు వీనిపై పెత్తనం చెలాయించుతుండటంకూడా ఈ జాగృతికి కారణమవుతున్నదని ప్రధాని తెలిపారు

చేనేత కార్మికసహకార సంఘాల ప్రతినిధుల సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 7

తెలంగాణా ప్రాంతపు చేనేత కార్మికుల సహకార సంఘం ప్రతినిధుల సమావేశం ఇటీవల శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ అధ్యక్షతన జరిగింది.

మగ్గాలు, చేనేతకు అవసరమయ్యే ఇతర సామాగ్రి ధరలపెరుగుదలనుసమావేశంలో సమీక్షించారు

ప్రస్తుత కరువు పరిస్థితిలో పిటి ధరలు పెంచడంపట్ల ప్రతినిధులు తమ విచారం వ్యక్తం చేశారు.

పిటి ధరల తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించ వలసిందిగా కాదు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీని కోరారు.

యుద్ధఖైదీల విడుదలకై తేదీ నిర్ణయం సాధ్యం కాదు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (యు.ఎన్.ఐ.)

పాకిస్తాన్ యుద్ధఖైదీలను భారతదేశంలో అవసరానికిమించి ఒక్క రోజు కూడా ఎక్కువ ఉంచమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న అన్నారు.

ఐక్య ఆసియా మహాసభలో ప్రసంగించిన అనంతరం ప్రశ్నలకు సమాధానమిస్తూ యుద్ధఖైదీల సమస్య కేవలం భారతదేశానికి మాత్రమే చెందినది కాదని ఈ ఉపఖండంలోని మూడుదేశాలు నిర్ణయించవలసిన అంశమని ఆమె అన్నారు.

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ ఇప్పటికే గుర్తించే అవకాశం లేనందున ఎంతకాలం వరకు ఈ యుద్ధఖైదీల సమస్య అపరిష్కృతంగా ఉండగలదని ఒకరు ప్రశ్నించగా యుద్ధఖైదీల విడుదల గురించి తేదీని నిర్ణయించడం ఏ ఒక్కరికీ సాధ్యంకాదని ఈ సమస్యకు మూలంగా గల అంశాలను పరిశీలించవలసి ఉంటుందని ప్రధాని తెలిపారు

అర్థికంగాను ఇతర విధాలాను యుద్ధఖైదీలు భారతదేశంపై పెద్ద భారమని, దీనికి మరో స్వసంతదేశంతో సంబంధం కలదని అందువల్ల ఈ అంశాన్ని మూడు దేశాలు కలసి నిర్ణయించాలని ఆమె వివరించారు.

నీరులేక నార్కట్‌పల్లి బస్సుడిపోలో పనికి అంతరాయం

(ఆంధ్రభూమి వితినిధి)

సూర్యాపేట ఫిబ్రవరి 7

నల్గొండజిల్లా నార్కట్‌పల్లిలో నీటి కొరత తీవ్రంగా ఉన్నది ఇక్కడి ఆర్.టి.సి. బస్సుడిపోలోబస్సులను కడిగడానికి తుడువడానికి ఉపయోగించేందుకు నీరు లభ్యం కావడంలేదు దాదాపు మూడు వందలమంది ఆర్.టి.సి. కార్మికులు ఇక్కడి పనిచేస్తున్నారు నీరులేకపోవడానికి నీరున్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది. అయినా నీరు పరిసరాలలో లభించడంలేదు ప్రభుత్వం ఈ ప్రాంతంలో నీటి సరఫరా కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటేతప్ప ఆర్.టి.సి. కార్మికులకు ప్రయాణికులకు తాగేందుకు నీరులభించే అవకాశంలేదు గతవారం రోజులుగా ఈ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సరఫరాకూడాలేదు. ఈపరిస్థితి ఈవిధంగానే కొనసాగేపక్షంలో ఆర్.టి.సి. డిపోలో పనిసంలిచిపోయేఅవకాశమున్నది

వారంరోజులపాటు ఇ. వి. పద్మనాభన్ నిరాహారదీక్ష

హైదరాబాద్ ఫిబ్రవరి 7

నల్గొండజిల్లా ముందు వారంరోజులు నిరాహారదీక్ష జరుపాలని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నాయకుడు శ్రీ ఇ.వి. పద్మనాభం దేశిన ప్రయత్నాలను పోలీసులు భగ్నం చేసారనీ, బలవంతంగా వారు గుడారాన్ని పెరికివేసారని సత్యాగ్రహులను అరెస్టు చేసారనీ తెలంగాణా ప్రజాసమితి కార్యనిర్వహణసమితి చైర్మన్ శ్రీ ఎస్. శంకరయ్య నిన్నఒక ప్రకటనలోఆరోపించారు అయితే పోలీసు డిప్యూటి కమిషనర్ ఆ తర్వాత కలిగించుకొని గన్‌పార్కులోని మృతవీరుల స్మారకచిహ్నం ముందు వారంరోజులు రిలే నిరాహారదీక్షలుసాగించడానికిఅంగీకరించారనీ, ఆ తరువాత సత్యాగ్రహులను విడుదల చేసారనీ, విడుదలన వెంటనే తమ ఏడురోజుల నిరాహారదీక్షను శ్రీ ఇ. వి. పద్మనాభం ప్రారంభించారనీ శ్రీ శంకరయ్య తెలియ జేసారు శ్రీ పద్మనాభం వెంట ఒక లోకు లేపులుపారదీక్షను శ్రీ ఎల్లప్ప కొనసాగిస్తారు.

రాష్ట్ర సమస్యపై ప్రధానికి రాష్ట్రపతికి వివరాలు

(ఆంధ్రభూమి వితినిధి)

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7

రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ గోడెమురహరి ఇటీవల ఆంధ్ర ప్రాంతంలో పర్యటించిన అనంతరం తనకు కలిగిన అభిప్రాయాలను కేంద్ర నాయకులకు తెలుపుతూ పరిస్థితి తీవ్రంగానే ఉంది. కాని వేర్పాటు వాదుల కేంద్రబలం ఉందో సమైక్యతా వాదులకు కూడా అంతబలం ఉందని చెప్పారు

శ్రీ మురహరి రాజ్యసభ ఉపాధ్యక్షుని హోదాలో ఉన్న కారణంచేత ఎటువైపు మొగ్గు చూపకుండా తటస్థ వైఖరి నవలంబిస్తున్నారు

డిటికి అందుతున్న పరమాదాల పట్టాలు 80 శాతం మంది ఎటూ మాట్లాడకుండా మౌనంగా ఉంటున్నారు వారు ఇయిటకు పొక్కడంలేదు కాని మనసులో మాత్రం సమైక్యతనే కోరుతున్నారు 80 శాతం మంది ఏదో ఏదైనసరే సమైక్య రాష్ట్రమే ఉండాలంటున్నారు అయితే ఆంధ్ర ప్రాంతానికి బాలా న్యాయమైన హక్కులు సాధించాలని వారు అభిప్రాయపడుతున్నారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రత్యేకంగా బొంబాయికి వెళ్లి రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరిని కలుసుకోవడంలో అంతర్గత సమీకరణ రాజకీయ పరిణామాలు తల్లిబ్బ పడుతున్నారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరితో 25 నిముషాలపేపు మాట్లాడారు

కేంద్రంలో పారదర్శకమైన సంక్షేమాన్ని గురించి వేర్పాటువాదుల వరాలలో బహిరంగంగా చెప్పుకొంటున్నారు

రాష్ట్రపతి శ్రీ గిరి ప్రధానికి ఇప్పటికి అయిదులేఖలు వ్రాసారు లేఖాంశాల గురించి మాత్రం తెలియడంలేదు

ఉద్యమాన్ని దెబ్బ తీయరాదని నాయకులకు విజ్ఞప్తి

వరంగల్, ఫిబ్రవరి 7

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం తీవ్రతరం కాగానే మళ్లీ ఉద్యమంలోకి డాక్టర్ చెన్నారెడ్డి ప్రవేశించడంపట్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్.జి.ఓ. సంఘం వరంగల్ శాఖ అధ్యక్షుడు శ్రీ ఉపేంద్రరావు హర్షం వ్యక్త పరచారు

అయితే మూడవపార్టి తెలంగాణా ప్రజలను మోసంచేసి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని దెబ్బతీయ ప్రయత్నించరాదని ఆయన శ్రీ రెడ్డిని హెచ్చరించారు

రాష్ట్ర సమైక్యతను కాపాడాలనే ప్రధాని ప్రకటనలను ఆయన ఖండించారు.

ప్రత్యేక రాష్ట్రవాదులతో రౌండ్ టేబుల్ చర్చలవల్ల ఫలితం లేదని రాష్ట్ర విభజన జరక్కుండా పరిష్కారమార్గమని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల పించను పెంచాయి అభ్యర్థనకు అంగీకారం

(ఆంధ్రభూమి వితినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 7

వరదనీటి నిర్వహణ తరువాత రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు జీతాలతో పాటు పించను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది

గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. వి. సరీన్ నిన్నటిరోజు పత్రికా వితినిధులతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు

ఉద్యోగివరదనీటిరక్షణ తేదీకి పూర్వపు పన్నెండునెలల సగటుజీతం పాతికవంతు పెంచడం ఈ పించను పెంచడానికి అర్హత. ఈ పెంచను విధానం ప్రకారంవరదనీటిరక్షణకి పూర్వపు 36 నెలల సగటుజీతం పాతికవంతు పెంచడం పొందడానికి అర్హుడని, అయితే ఉద్యోగులసంఘాలవిజ్ఞప్తులపేరకు దీనిసవరణకు ప్రభుత్వం అంగీకరించిందని అయన వెల్లడిచేసారు

గుళ్ళకోట యూత్ క్లబ్బుకు జిల్లా స్థాయిలో బహుమతి

అనంతపురం ఫిబ్రవరి

లక్కెట్టిపేట సమితికి చెందిన గుళ్ళకోట గ్రామ "శ్రీరామ యూత్‌క్లబ్"కు జిల్లా పరిషత్ నియ్యి రూపాయిలను బహుమతిగా ఇచ్చింది

1971-72 సంవత్సరంలో ఉత్పత్తి ప్రాతిపదికపై ఈక్లబ్ చేపట్టిన కార్యక్రమాలను ప్రశంసిస్తూ ఈబహుమతిని ఇచ్చింది. క్లబ్ సభ్యులు ఇటీవల సమావేశమై ఈ డబ్బులో వ్యవసాయానికి అనువైన మూడు ఎకరాల భూమిని తీసుకొని అదిక రాలుబడి నిల్చే వరిపంటను వేయడానికి నిర్ణయంగై కొన్నారు.

తెలంగాణా వాలీబాల్ అసోసియేషన్

హైదరాబాద్ ఫిబ్రవరి 7

హైదరాబాద్ సెంట్రల్ వాలీబాల్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం నిన్న ఇక్కడ జరిగింది అసోసియేషన్ పేరును ఈ సమావేశంలో "తెలంగాణా వాలీబాల్ అసోసియేషన్‌గా మార్చుతూ నిర్ణయం గైకొన్నారు. ఇక మీదట ఈ అసోసియేషన్‌లో ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రధాన కార్యదర్శి తెలంగాణా వాలీబాల్ అసోసియేషన్ రూమ్ నెం: 2, బ్లాక్ నెం: 2, లాల్‌బహదూర్ స్టేడియం, హైదరాబాద్‌తో జరపవలసి ఉంటుంది.

కొత్తపేట సర్దార్ పటేల్ యువజన సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 7

హైదరాబాదు తూర్పుతాలూకాకు చెందిన కొత్తపేటలో ఇటీవల గ్రామ సర్పంచ్ శ్రీ ఆకుల బాలయ్య అధ్యక్షతన యువజనసంఘం ఎన్నికలు జరిగాయి.

నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ నిమ్మల అర్జునగౌడు. ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. జగన్నాథము, కార్యదర్శి శ్రీ రాపల్ల రాందాసు, సహాయ కార్యదర్శి శ్రీ నర లక్ష్మయ్య కోశాధికారి శ్రీ ఎమ్. జగన్నాథ్ ఇంకా 21 మంది యువకులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు

రాష్ట్ర విభజన కోరుతూ నగరంలోని ఆంధ్ర గెజిటెడ్ ఆఫీసర్ల సమ్మె

(ఆంధ్రభూమి వితినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 7

రాష్ట్ర విభజనను కోరుతూ నగరంలోని ఆంధ్ర గెజిటెడ్ అధికారులు నిన్న నాలుగు రోజుల సమ్మె పాటించారు

సెక్రటేరియట్ ఆంధ్ర సెక్షన్ ఆఫీసర్ల సంఘం ప్రకటనను బట్టి మొత్తం 216 మంది ఆంధ్ర అధికారులో 21 మంది మాత్రమే అధికారులు హాజరైనారు కాని పత్రికా వితినిధి కథనం ప్రకారం 42 మంది హాజరైనారు

జంటనగరాలలోగల 30 శాఖాధిపతుల కార్యాలయాలలోని 275 మంది ఆంధ్ర గెజిటెడ్ అధికారులో 195 మంది డ్యూటీకి హాజరైనారని సమ్మె విలువుకు అత్యల్పంగా మాత్రమే సమర్థన లభించినదని ప్రభుత్వ వితినిధి అన్నారు

సెక్రటేరియట్‌లోని ఆంధ్ర అసిస్టెంట్ సెక్షన్‌లో సమ్మెలో అసలే పాల్గొనలేదని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు

రేడియోలను వాంఛాదాలపై కొని మీ డబ్బును వృధా చేయకండి!



హైదరాబాదు మరియు సికిందరాబాదులో మొదటి సారిగా 3 బ్యాండ్ ఆల్‌వేవ్ ట్రాన్సిస్టరు రు 80/లు నుండి రు 150/-లు వరకు మరియు 5 సంవత్సరాల గ్యారంటీ ఒక సంవత్సరం ఉచిత సేవతో హెచ్ ఎం.వి 4/సి రేడియో 6 బ్యాండు, 6 వాల్యు రు 120/-లకు మరియు ఎండబ్ల్యు లోకల్ ట్రాన్సిస్టరు 40/- నుండి రు 60/-లకు లభిస్తాయి నూతన డిజైన్లలో ట్రాన్సిస్టరు మరియు రేడియాలు దిగువ లభ్యమవుతాయి

విజయ రేడియోస్

5-4-669 మాలకుంట గోషామహాల్ రోడ్, హైదరాబాదు-12

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనపక్కన మా సాలురు విక్రయించాం!

ఎగ్జిబిషన్ కార్యాలయం ఎదుట

(MAS)

విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది సమ్మెపై ఎం. పి. విమర్శ

నిజామాబాద్, ఫిబ్రవరి 6

కొన్ని వారాల క్రితం ఆంధ్ర ప్రాంతంలో జరిగినట్టుగా తెలంగాణా ప్రాంతానికిచెందిన విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులుసమ్మెచేయడం దేశభద్రకి కొరవడిన పర్యవసానమే అవుతుందనీ, సమ్మె మూలంగా ప్రజలకు కలిగే అసౌకర్యాలను, ప్రత్యేకించి వ్యవసాయదారులకు కలిగే నష్టాన్ని ఉద్యోగులు విస్మరించడం విచారకరమని వారు కర్తవ్య నిర్వహణలో విఫలమైనట్లేనని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం రామగోపాలరెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు

9వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి రచయితల సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 7

విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కామర్స్ కళాశాలలో ఈనెల 9వ తేదీ మధ్యాహ్నం 2-30 గంటలకు ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల రచయితల సంఘం సర్వసభ్య సమావేశం జరుగుతుందని రచయితల సంఘం ఒక ప్రకటనలో తెలియజేసింది అనుబంధ కళాశాలల విద్యార్థులు కూడా అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

రాజ్యాంగం కొత్త పదులు ప్రధానికి బహూకరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7

ఇరవై అయిదవ స్వాతంత్ర్య జయంత్యుత్సవాలను పురస్కరించుకొని ఇంగ్లీషు హిందీ భాషలలో ప్రత్యేకంగా ప్రచురించిన రాజ్యాంగచట్టంప్రతులను కేంద్రన్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్ ఆర్ గోఖలే మొన్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి బహూకరించారు రాజ్యాంగ చట్టంపైన్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే చేసిన సమీక్ష ఇంగ్లీషు పతిలో ఉన్నది.

అందరికీ అభిమానమైనది రెడ్ లేబుల్ టీ - కారణం?

రెడ్ లేబుల్ హెచ్చు కప్పుల రుచికరమైన మంచి, చిక్కటి టీ నిస్తుంది

రెడ్‌లేబుల్ భారతదేశంలో అత్యధికంగా అమ్ముడయే ఆకు టీ అంటే ఆశ్చర్యం కాదు

44 7157

ఆకాశవాణి

శుక్రవారం 9-2-1973

హైదరాబాద్-ఎ

405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ: 6-00 వందేమాతరం 6-04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని యాదగిరి లక్ష్మీనరసింహ సుప్రభాతం, కృష్ణశాస్త్రి కృతులు, పంపాదాయ కీర్తనలు 6-40 సూక్తిముక్తావళి 6-45 వాద్యగోష్ఠి 6-55 పాడి-పంట 7-04 కార్యక్రమ వివరణ 7-15 గాంధి మార్గము 7-25 సంకీర్తనం 7-45 జి. నటరాజన్ 8-20 పద్యతోరణం ప్రసంగం: డా. యోగానందశర్మ 8-25 సి. ఇందిరామణి 9-00 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 11-45 ఉచ్చతర ప్రాథమిక పాఠశాలకు (విజయవాడ నుండి రిలే) 12-05 సి. ఇందిరామణి 12-20 హిందీ పాఠం 12-40 కార్మికుల కార్యక్రమము కార్మికసంక్షేమం: ప్రమాదనివారణదర్శకులు సంగీతం కాలాగీతిక 1-10 చిత్రసీమ 1-30 తరుణీమందలి శ్రీల కార్యక్రమం 1-59 వాతావరణమాలిక 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-30 డి. రామారావు: వేణువు 5-55 సుఖసంసారం 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు ఉర్దూ (హైదరాబాద్ కడపటి మాత్రమే) 6-25 ప్రసారి విశేషాలు 6-30 మందారమాల 6-55 పేద్య సమాచారం 7-00 అనగ అనగ కథానిక 7-15 గ్రామస్థులరేడియో గోష్ఠి (విజయవాడ నుండి రిలే) 7-40 రైతులకు సూచనలు 7-45 సంచికాకార్యక్రమం: సూర్యకాంతంగారితో పరిచయం 8-00 నడుస్తున్నచరిత్ర (విజయవాడ నుండి రిలే) 8-10 విరామసంగీతం 8-15 జి. నటరాజన్ 9-15 భారత భారతి (విజయవాడనుండి రిలే) 9-30 పాండవ రాజసూయం: కథాకాలక్షేపం 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

217.4 M (1380 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-40 ఈశ్వరం అల్లా తేరేనామ్ యువవాణి 7-02 కార్యక్రమావళి 7-05 కర్ణాటక సంగీతం 7-20 నవ్వుబాబు-పువ్వులు 7-30 పిల్లిగానే 7-50 రేడియోకళాకారుల 8-10 కర్ణాటక సంగీతం 8-25 చిత్రసీమ 9-00 నందలాల్ మోష్ పరోద్ 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 1-45 వాద్య సంగీత్ 2-20 అల్లారఖా తబా 2-20 పిల్లిగానే 2-30 బహీనోనకేలియే 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ యువవాణి 5-30 సుగమసంగీతం 5-45 పిల్లిగానే 6-10 పాశ్చాత్య సంగీతం 6-40 చైతన్యనవంతి 7-02 కార్యక్రమావళి 7-05 లలిత సంగీతం 7-20 కథాగీతిక 8-02 కార్యక్రమ విశేషాలు 8-05 మరాటి కార్యక్రమం 8-35 సుగం సంగీత్ 9-00 నైరంగ్ 9-30 బిస్మిల్లా ఖాన్: షెహనాయ్ 9-45 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి.

ఆలియా కళాశాలలో ప్రజాసమితి అనుబంధ విద్యార్థి సంఘం

హైదరాబాద్ ఫిబ్రవరి 7

ఆలియా జూనియర్ కళాశాల విద్యార్థుల సమావేశం ఇటీవల శ్రీ బి. మహేష్‌బాబు అధ్యక్షతన జరిగింది. తెలంగాణా ప్రజాసమితికి అనుబంధంగా ఒక విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంఘానికి శ్రీ అశోక్‌కుమార్ అధ్యక్షుడుగా శ్రీ జగజీవన్ ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీ కె చిన్నప్పరెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ బి. మహేష్‌బాబు కన్వీనర్‌గా ఒక కార్యాచరణ సంఘాన్ని కూడా ఎన్నుకున్నారు.

పాల్వంచలో ఆంధ్ర తెలంగాణా సిబ్బంది సమ్మె

కొత్తగూడెం, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ.)

సంయుక్త కార్యాచరణమండలి విజ్ఞప్తి పురస్కరించుకొని మొన్న పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రంలోని ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొన్నారు. పలితంగా థర్మల్ విద్యుత్ కేంద్రంలోని నాలుగు ఉత్పాదక కేంద్రాలు మూతపడ్డాయి.

ఆంధ్రగెజిటెడ్ అధికారులందరూ రెండురోజులు "సెలవు" తీసుకున్నారు.

సికింద్రాబాద్‌లో విమల్ రిటెయిల్ షాప్ ప్రారంభం

అందరిలోకీ విమల్ బట్టలన్నీ అమ్ముతూ అత్యల్ప లాభంతో అత్యధిక అమ్మకాలు చేయడానికే విమల్ రిటెయిల్ షాప్. పాలిస్టర్ "చెక్-బుక్" బట్టలు, 'ఫార్మాల్', నిలెడ్, 'బెల్ఫాస్ట్' మరియు 'స్టైల్' రకాల 'టెర్లీన్' సూటింగులు. మరి ఇంకా ఎన్నో. ఈ బట్టలలో చాలా భాగం ఎంతో ప్రత్యేకత గలవి. వీ ఇతర మిల్లులూ సమకూర్చనివి. ఆలస్యమే, ఒక సారి విచ్చేయండి. మీరు మెచ్చేవి, మీకు నచ్చేవి ఎన్నుకోండి!

విమల్

ఏ కొనుగోలు ఎప్పుడూ ఏదో ప్రత్యేకతనాన్ని అందిస్తుంది. పాలిస్టర్ సూటింగులు • క్రెడెన్ పాంటింగ్స్ • పట్టుదుస్తులు • తివాసీలు

విమల్ రిటెయిల్ షాప్,
కాచారి వీరేశలింగం ఎంటర్ ప్రైజెస్,
కాచారి పేట్లబుర్జ్, ఆపరేట్ బజార్, సికింద్రాబాద్

Chakra-VF-46 Tel

ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీస్, ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ రామచంద్రలహోటిచే నేడే ప్రారంభోత్సవం జరుపబడును

స్వాతంత్ర్యానంతరం నౌకానిర్మాణంపట్ల నిర్లక్ష్యం

అడ్మిరల్ ఎస్. ఎమ్. నందా విమర్శ

మద్రాస్, ఫిబ్రవరి 7 (యు.ఎస్.ఐ)

స్వాతంత్ర్యానంతరం దేశంలో తీరప్రాంత నౌకానిర్మాణ పరిశ్రమను పట్ల నిర్లక్ష్యం వహించి యుండటాన్ని గురించి పదవీ విరమణ చేసున్న మొట్టమొదటి నౌకాదళాధిపతి అడ్మిరల్ ఎస్. ఎమ్. నందా ఆదివారం బహిరంగ వ్యక్తం చేశారు.

స్వాతంత్ర్యం లభించి 25 సంవత్సరాలు దాటినా కొత్తగా పడవలు, నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరగలేదని పదవీ విరమణ చేయబోతున్న అడ్మిరల్ నందా పేర్కొన్నారు.

స్వతంత్ర భారతదేశంలో నిర్మించిన ప్రప్రథమ నౌకా నిర్మాణ కేంద్రమంటూ 1875లో మ్యాసమీ కాట్సన్‌లో ఏర్పడబోతున్నదని ఆయన అన్నారు.

ఇంత పెద్దదైన మన దేశంలో మన రవాణా నౌకలను మనమే నిర్మించుకొనలేక పోవటానికి కారణం కనపడటం లేదనీ రవాణా నౌకలు మనకు అప్పుగానీ మనం అద్దెకు నిర్మించుకొన లేకపోయామనీ ఆయన అన్నారు.

